WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

24-2-2025





03

## ఖమ్మంలో వ్యాపార మాంద్యం

### చిరు వ్యాపారుల గుండెల్లో గుబులు

04



## మొక్కజొన్న ఎండుతోంది

### నీరందించండి సారూ

**ఎన్ఎస్పీ అధికారులు పట్టించుకోవడం లేదంటూ రైతుల ఆగ్రహం**

సాగర్ నీరు విడుదల చేయాలని మండల పరిధిలో కలకోట మేజర్ పరిధిలోని నారాయణపురం గ్రామ రైతులు ఆదివారం ఆందోళన నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.రైతులకు మద్దతుగా రైతులు, రైతు సంఘాల నాయకులు దీక్షలో కూర్చోనున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలకోట మైనర్ పరిధిలో సాగు చేసిన మొక్కజొన్న పంట నీరందక ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

బోనకల్, మహా



02

## సమాజ వికాసానికి సాహిత్యం దోహదం

**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 23, మహా.** సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుందని ఉదయ సాహితి తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి పేర్కొన్నారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఉదయసాహితి(సాహిత్య వికాస వేదిక) తెలంగాణ రాష్ట్ర సర్వ సభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో దాస్యం సేనాధిపతి ప్రసంగించారు. సమాజ మార్పును కోరే రచనలు రావాలన్నారు. అందుకు ఉదయ సాహితి వేదికగా నిలిచిందన్నారు.



# ఖమ్మం భూమిపై భక్తి గంగ

02

## పెవిలియన్ గ్రౌండ్‌లో భక్తుల గర్జన

- హనుమాన్ భక్తి చరితలో కొత్త అధ్యాయం
- నాలుగు వేల మంది తోపారాయణం
- వండర్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్, జీసస్ బుక్ ఆఫ్ రికార్డ్
- సంస్థల ప్రతినిధులు హాజరు.



ఖమ్మం, మహా

ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ భక్తి భావంతో నిండిపోయింది. శత సహస్ర హనుమాన్ చాలీసా పారాయణం పేరుతో నిర్వహించిన ఈ మహా కార్యక్రమంలో నాలుగువేల మందికి పైగా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. వేదికపై మూడున్నర లక్షలకు పైగా పారాయణం పూర్తవ్వగా, ఈ ఘన కార్యానికి వండర్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్, జీసస్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థల ప్రతినిధులు హాజరై రికార్డును ధృవీకరించారు. స్తంభాద్రి ఆధ్యాత్మిక సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తుల్లో ఆనందోత్సాహాలను నింపింది.

# ఖమ్మం భూమిపై భక్తి గంగ

**ఖమ్మం -మహా:** ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ భక్తి భావంతో నిండిపోయింది. శతసహస్ర హనుమాన్ చాలీసా పారాయణం పేరుతో నిర్వహించిన ఈ మహా కార్యక్రమంలో నాలుగువేల మందికి పైగా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. వేదికపై మూడున్నర లక్షలకు పైగా పారాయణం పూర్తవ్వగా, ఈ ఘన కార్యానికి వండర్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్, జీసస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థల ప్రతినిధులు హాజరై రికార్డును ధృవీకరించారు. స్తంభాద్రి ఆధ్యాత్మిక సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు ఆదివారం జరిగిన శతసహస్ర హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం అద్భుతంగా జరిగింది. సుమారు 4,000 మందికి పైగా భక్తులు పాల్గొని, భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. వేదికపై మూడు లక్షల పైగా హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా పూర్తయింది. ఈ విశేష హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం భక్తుల్లో భక్తిశ్రద్ధను పెంపొందించేలా నిలిచింది. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఆర్. జె. సి. కృష్ణ హాజరయ్యారు. వీరితో పాటు ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖులు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్తంభాద్రి ఆధ్యాత్మిక సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా సమితి చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, సెక్రటరీ గన్నవరపు నాగేశ్వరరావు, డైరెక్టర్స్ లగడపాటి రామారావు, ప్రతాపని నరసింహారావు, కటకం చిన్న హనుమంతరావు,



## రికార్డు స్థాయిలో పారాయణం సంస్థల గుర్తింపు

ఈ విశేష కార్యక్రమాన్ని వండర్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్, జీసస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థలు పరిశీలించాయి. వీరి ప్రతినిధులు వేదిక వద్ద వచ్చి ఈ కార్యక్రమాన్ని ధృవీకరించి, రికార్డులను ప్రకటించి అవార్డులను అందించారు.



## స్కాలర్షి ప్ వెంటనే విడుదల చేయాలి



**ఇల్లెందు ,ఫిబ్రవరి 23 .మహా:** ఇఫ్టు కార్యాలయంలో పి డి ఎస్ యు ముఖ్యుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు భూక్యా శ్యామ్ అధ్యక్షత వహించగా రాష్ట్ర సహాయ కార్యదర్శి డి ప్రణయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ పాల్గొని మాట్లాడుతూకొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తానని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేస్తానని చెప్పిమాట తప్పారని అన్నారు. మెస్ చార్జీలు పెంచుతానని, మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తానని, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తానని చెప్పి నేడు గద్దెనెక్కిన తర్వాత హామీలను తుంగలో తొక్కి విద్యార్థులను మోసం చేసిన కీర్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. నాటి ప్రభుత్వం విద్య రంగ సమస్యలను ఎక్కడికి అక్కడే వదిలేసిందనీ అదే తీరులో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే అమలు చేస్తుందనీ దీనివల్ల విద్యార్థులు ఉన్నత చదువులను చదవలేక మధ్యలోనే మానీ వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ ప్రహ్లాద్ కుమార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జర్నలిస్టులు



**కూసుమంచి, ఫిబ్రవరి 23, మహా:** ఖమ్మం రూరల్ మండలం నాయుడిపేట బైపాస్ లోని ఓ పంక్షన్ హాల్ జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరైనా కూసుమంచి జర్నలిస్టులు నీవు దంపతులను ఆశీర్వదించారు. కూసుమంచి మండలం గురువాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి రమాదేవి కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల జర్నలిస్టులు పెండ్ర అంజయ్య, గరిణి నాగేశ్వరరావు, కొండా శ్రీనివాస్ రావు, కొలికపొంగు సతీష్, మాతంగి భార్గవ్, వేముల జనార్థన్ రావు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ళపాడు గ్రామంలో ఐద్వా విస్తృత ప్రచారం



**బోనకల్, ఫిబ్రవరి 22, మహా:** మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ఆదివారం బోనకల్ మండల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి మహిళా సంఘం జిల్లా మహిళా సంఘం కార్యదర్శి బండి పద్మ, బోనకల్ మండల మహిళా సంఘం కార్యదర్శి జొన్నలగడ్డ సునీత, బోనకల్ మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి కిలారు సురేష్ పాల్గొన్నారు.సభ్యత్వాలను చేర్పిస్తూ,మహిళ సమస్యల పరిష్కారం కోసం ,వారి హక్కుల కోసం నిరంతరం మహిళా సంఘాలు పోరాటం చేస్తున్నాయని అలాగే ఏప్రిల్ రెండవ తారీకు నుండి ఆరవ తారీకు వరకు తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో సిపిఎం పార్టీ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ప్రచారం నిర్వహించారు.

## ఉపాధ్యాయుల విద్యార్థుల శ్రమదానం



**మధిర ఫిబ్రవరి 23 మహా:** మండల పరిధిలోని మాటూరు హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తమ వంతు శ్రమదానం చేసి పలువురి కి ఆదర్శంగా నిలిచారు మాటూరు పేట నుండి దెందుకూరు వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో కంపచెట్లు విపరీతంగా పెరిగిపోవడం వల్ల వాహనదారులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నవి. ముఖ్యంగా రాత్రి వేళల్లో విష సర్పాలు దగ్గరకు వచ్చేదాకా తెలియక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి గుండా గోసవీడు మర్లపాడు నాగవరపాడు మాటూరుపేట తదితర గ్రామాల ప్రజలు మధిరకు రాకపోకలు సాగిస్తుంటారు ఈ విషయంపై సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఉపయోగం లేకపోయింది. ఈ విషయాన్ని మానవత్వంతో గ్రహించిన మాటూరు హై స్కూల్ కి చెందిన ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు మరియు మేడేపల్లి శ్రీనివాసరావు నడుం బిగించి శ్రమదానంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మోసాన్ని ప్రజలు గ్రహించారు



**కారేపల్లి,మహా:** ప్రజలలో బీఆర్ఎస్ అంటే భరోసా ఇచ్చేది గా నమ్మకమని స్థానిక ఎన్నికలలో సత్తాచాటుదామని వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ అన్నారు. ఆదివారం కారేపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే వివిధ గ్రామాల్లో పర్యటించారు. గేటురేలకాయల పల్లిలో మాజీ ఎంపీటీసీ ధర్మసోత్ శంకర్ గృహప్రవేశం వేడుక, ఇటీవల వివాహం జరిగిన గణితి రామారావు కుమారు డి ని ఆశీర్వదించారు. మొట్లగూడెంలో మృతి చెందిన సూరపాక రాంబాయి సంస్కరణ కార్యక్రమానికి హాజరై రాంబా కి చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అప్పాయిగూడెంలో వంచె కట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ 6గ్యారంటీలు, 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసగించి అధికారం లోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజలను గ్రహించి తగిన బుద్దిచెప్పనున్నారన్నారు. మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నేత కేసీఆర్ మాత్రమే ప్రజల కష్టాలు తీర్చి భరోసా కల్పి స్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, నాయకులు జడల వెంకటేశ్వర , జర్పల హచ్చు, సాగబోయిన సతీష్, వీరబాబు, నామా శంకర్, జుంకీలాల్, శంకర్, సోమందుల నాగరాజు, జడల క ళ్యాణ్, దారావత్ వికాన్, భూక్యా మధు, గణిత ముత్యాలరావు, మూతి కోటేశ్వరరావు, బొల్లి అప్పారావు, వాంకుడోత్ పూర్ణ, భూక్యా కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కారేపల్లి, మహా:** సింగరేణి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారేపల్లి 1990-1991, పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గురువులను సన్మానించిన విద్యార్థినీ విద్యార్థులు కలయికతో ఆట ఆటలతో పాలుపంచుకున్నారు పలువురు విద్యార్థినీ విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు .పూర్వ విద్యార్థులు చీమలదారి ఉపేందర్, కర్నాటి భాస్కర్, యాకుబ్ అలీ, ఆకారపు రామారావు, మౌలానా, గణితి రఘు, శివ, మల్లికార్జున్, బాలకృష్ణ, అక్తర్, సక్రు, వెంకటనారాయణ, కేశగాని ఉపేందర్, గౌస్ భాయ్, సాయినీ సైదయ్య, షరీఫ్, కొమ్ము లలిత, కొండపల్లి అరుణ, దొండేటి పుష్ప తదితరులు పాల్గొన్నారు. గురువులు జగన్ మోహన్ రావు, సాంబశివరావు, సత్యనారాయణ ఉన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**కారేపల్లి,మహా:** పేకాట స్థావరంపై కారేపల్లి ఎస్సై ఎన్. రాజారాం ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు దాడి చేసిన ఐదుగురు వ్యక్తులను అ దుపులోకి తీసుకున్నారు. రేలకాయలపల్లికి చెందిన వ్యక్తులు పేకాట అడుతున్నారన్న సమాచారంతో పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను ఆదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుండి రూ. 4700 నగదు, 3 సెల్ పోన్లు, ఒక బైక్ను సీజ్ చేసి శోభన్బాబు, కొర్స కోటయ్య, భూక్య సురేష్, కుంజా సురేష్, రాజే ష్ లపై కేసునమోదు చేసినట్లు ఎస్సై ఎన్. రాజారాం తెలిపారు

## తలసేమియా చిన్నారులకు రక్తదానం

**కారేపల్లి,మహా:** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తం కొరతతో ఇబ్బందులు పడుతున్న తలసేమియా చిన్నారులకు రక్తంను అందించటానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు స్వచ్ఛంధంగా వచ్చి రక్తందానం చేశారు. ఈసందర్భంగా సంకల్ప స్వచ్ఛంధ సంస్థ పౌండర్ ప్రొద్దుటూరు రవిచందర్ మాట్లాడుతూ తలసేమియా బాధపడుతున్న చిన్నారుల జీవితాలను కాపాడటానికి రక్తం కొరత లేకుండా చేయుటానికి సంకల్ప సంస్థ యువకులు రక్తం దానం చేసేలా చైతన్యం చేస్తుందన్నారు.

## ప్రభుత్వ భూమి అక్రమణ చేయలేదు

**కారేపల్లి, మహా:** కారేపల్లిలో బీసీ హాస్టల్ కు కేటాయించిన ప్రభుత్వం భూమిని ఏ సామాజిక వర్గం ఆక్రమించలేదని సేవాలాల్ కమిటీ నాయకులు అన్నారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ జయంతిని పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా ఉన్న స్థలంలో అధికారుల అనుమతితో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా జరిపామన్నారు. బంజారాలా ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ప్రశాంతంగా ప్రభుత్వ భహేమిలో నిర్వహిస్తే దానిని కొందరు వక్రీకరించి ప్రభుత్వ భూమిని అక్రమించినట్లు ప్రచారం చేయుటం, అధికారులకు వి ర్యాదుచేయుటం విచాకరమన్నారు.



## ప్రభుత్వం స్పందించాలి...

"మేము పాతతరం వ్యాపారులం. మా తండ్రి, తాత నుంచి వ్యాపారం చేస్తూనే వస్తున్నాం. కానీ ఇప్పుడు మా పిల్లలకు ఈ వ్యాపారాన్ని ప్పగించలేకపోతున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, మరికొన్ని నెలల్లోనే చాలా దుకాణాలు మూతపడతాయి" అని ఒక వ్యాపారి బాధపడుతున్నారు.

ఖమ్మం వ్యాపార రంగం మరింత దిగజారకముందే... ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. చిన్న వ్యాపారులను రక్షించడానికి, బ్రాండ్ షాపింగ్ మాల్స్‌కు ఒక హద్దు విధించడానికి, వ్యాపార వృద్ధికి మద్దతుగా కొత్త విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉంది. అప్పుడే ఖమ్మం మళ్లీ ఒక నూతన వ్యాపార కేంద్రంగా ఎదగగలుగుతుంది!

# ఖమ్మంలో వ్యాపార మాంద్యం

## చిరు వ్యాపారుల గుండెల్లో గుబులు

- "బ్రాండ్ షాపింగ్ మాల్స్ ... చిరు వ్యాపారులకు శాపమా?"
- "పంతాలకు మద్దతు లేక .. ఖాళీ అవుతున్న దుకాణాలు"
- "దుకాణ అద్దె భారం కస్టమర్లు లేక నష్టాల ఊబిలో చిన్న వ్యాపారులు"
- "చిరు వ్యాపారులకు ప్రభుత్వం అండగా నిలవకపోతే... ఖమ్మం వ్యాపార రంగం కుదేలు"

**ఖమ్మం - మహా:** ఒకప్పుడు రద్దీగా ఉండే వీధులు... ఇప్పుడు వెలవెల. దుకాణాల్లో కస్టమర్ల కోసం ఎదురు చూపులు... కానీ కొనుగోలు చేసే వారు లేరు. ఖమ్మం పట్టణ వ్యాపార రంగం క్షీణిస్తోంది. చిన్న వ్యాపారులు గడిచిన రెండు మూడు సంవత్సరాలుగా భారీ నష్టాలను చవిచూస్తున్నారు. కొత్తగా ఏర్పడిన బ్రాండ్ షాపింగ్ మాల్స్ %-% చిరు వ్యాపారులకు పెనుముప్పుగా మారాయి. ఒకప్పుడు వ్యాపార కేంద్రంగా వర్ధిల్లిన ఖమ్మం ప్రధాన వీధులు, బజార్లు ఇప్పుడు మూగబోయాయి. "షాపు అద్దె, ఉద్యోగుల జీతాలు, విద్యుత్ బిల్లులు %-% ఖర్చులన్నీ పెరిగిపోయాయి. కానీ అమ్మకాలు శూన్యానికి చేరుకున్నాయి" అని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### వ్యాపారాలకు వెలసివస్తున్న చీకటి రోజులు

నిత్యం కస్టమర్లతో కళకళలాడే ఖమ్మం ప్రధాన వ్యాపార ప్రాంతాలు -గ్రెయిన్ మార్కెట్ రోడ్డు, పీఎస్ఆర్ రోడ్డు, గాంధీ చౌక్, ట్రంక్ రోడ్డు, కాల్వ ఒడ్డు, కమాన్ బజార్, కస్బా బజార్, రామాలయం వీధి, రైల్వే స్టేషన్ రోడ్డు, సంజీవ రెడ్డి భవన్ రోడ్డు, పాత బస్టాండ్ సెంటర్, వైరా రోడ్డు, బైపాస్ రోడ్డు, మమత రోడ్డు - ఈ ప్రాంతాలన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. దుకాణదారులు ఖాళీగా కూర్చుని మొబైళ్లలో సినిమాలు, సీరియళ్లు చూస్తూ కాలక్షేపం చేయాల్సిన పరిస్థితి వచ్చింది.

### పెద్ద షాపింగ్ మాల్స్ రావడంతో చిరు వ్యాపారులకు దారిదీపం

ఇటీవల ఖమ్మంలో భారీ స్థాయిలో బ్రాండ్ షాపింగ్ మాల్స్ ప్రారంభమయ్యాయి. ఒకేచోట అన్నిరకాల వస్తువులు, ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్లు - ఇవన్నీ కస్టమర్లను చిన్న దుకాణాలకు దూరం చేస్తూ, బ్రాండ్ షాపింగ్ మాల్స్ వైపు లాగుతున్నాయి. "మేము ఇక్కడ చిన్నగా బట్టల షాపులు, జనరల్ స్టోర్స్ నడుపుతున్నాం. కానీ ఇప్పుడు మా దగ్గరికి కస్టమర్లు రావడం లేదు. అందరూ బ్రాండ్ షాపింగ్ మాల్స్‌కే వెళ్తున్నారు" అని ఒక వ్యాపారి వాపోతున్నారు.

### అద్దెల భారం - కస్టమర్లు లేక నష్టాల ఊబిలో వ్యాపారులు

షాపు అద్దె రూ. 30,000... విద్యుత్ బిల్లు, పనివారి జీతాలు కలిపి నెలకు రూ. 50,000 ఖర్చవుతోంది. కానీ రోజూ అమ్మకాలు సరిగ్గా లేకపోవడంతో ఆ ఖర్చులు కూడా తేలడం లేదు" అని ఒక వ్యాపారి కన్నీరు పెట్టుకున్నారు. "దుకాణం కట్టివేయాలని అనిపిస్తోంది. కానీ పెట్టుబడి మొత్తం పోతుందనే భయంతో సహనంగా ఉన్నాం" అని మరో వ్యక్తి బాధపడుతున్నారు.

### టూ-లెట్ బోర్డులతో నిండిపోతున్న దుకాణాలు

ఒకప్పుడు ఇక్కడ ఒక దుకాణం ఖాళీ అయితే వెంటనే మరొకరు అద్దెకు తీసుకునేవారు. కానీ ఇప్పుడు 'టూ-లెట్' బోర్డులతో దుకాణాలు ఒడిపోతున్నాయి. ఎవరూ కొత్తగా వ్యాపారం పెట్టేందుకు ముందుకు రావడం లేదు" అని ఒక సీనియర్ వ్యాపారి ఆందోళన వ్యక్తం చేశారు.



## విజయవంతమైన గురుకుల ప్రవేశ పరీక్ష

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 మహా:** సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష విజయవంతమైంది. 2025-26 సంవత్సరానికి గురుకులంలో 5, 6, 7, 8, 9 తరగతులకు చెందిన విద్యార్థుల ప్రవేశం కోరకు పరీక్ష నిర్వహించారు. నేలకొండపల్లి గురుకుల బాలికల పాఠశాల కేంద్రంలో 477 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కాగా జిల్లా నలుమూలల నుంచి 471 మంది పరీక్షకు హాజరయ్యారు. ఆరుగురు మాత్రం హాజరు కాలేదు. పరీక్ష పేపర్ల ను పోలీస్ స్టేషన్ నుంచి బందోబస్తు నడుమ కేంద్రంకు తీసుకొచ్చారు. విద్యార్థులతో పాటు, వారి తల్లిదండ్రులు పరీక్ష కేంద్రం కు రావటంతో గురుకులం సందడి గా మారింది. పరీక్షలను డిపార్ట్మెంట్ ఆఫీసర్ మల్లయ్య, చీఫ్ సూపరిండెంట్ యం.పద్మావతి లు పర్యవేక్షంచారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఇన్విజిలేటర్స్, సిబ్బంది పాకనాటి కన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీమా చెక్ పంపిణీ



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 మహా:** మండలం లోని గువ్వలగూడెం గ్రామానికి చెందిన మాతంగి ఆశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు కు బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ ఉన్నందున్న పార్టీ తరుపున బీమా చెక్కు ను ఆయన కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కును పార్టీ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య చేతుల మీదుగా అందించారు. ఆదివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పార్టీ కార్యాకర్తలకు బీమా సౌకర్యాం కల్పించిన ఘనత బీఆర్ఎస్ కు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోసైటీ డైరెక్టర్ నంబూరి సత్యనారాయణ, వంగూరి మహేష్, గుగులోత్ నాగయ్య, బొల్లికొండ వెంకటనారాయణ పాల్గొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకలలో నాయకులు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 మహా:** మండలం లోని రాయగూడెం గ్రామంలో ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ తీగ రమణయ్య మనవడు, మనవరాలు నూతన వస్త్రాలంకరణ మరియు పంచెకట్టు వేడుకలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఆదివారం చిన్నారుల స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల ను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, సూరేపల్లి రామారావు, బీఆర్ఎస్ నాయకులు నంబూరి సత్యనారాయణ, షేక్ హుస్సేన్, జర్నలిస్టు సంఘం నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ల కోటయ్య, మల్లేల ఉపేందర్, గంజికుంట్ల వెంకన్న, సఖినేటి అరుణ్ కుమాం పాల్గొన్నారు..



మహా పత్రిక
ANN తెలుగు

# రోడ్డు ప్రమాదం

## ఐదుగురుకు తీవ్ర గాయాలు..







**నేలకొండపల్లి, ఫిబ్రవరి 23 మహా:** మండలం లోని పలు చోట్ల రోడ్ల పై ప్రమాదాలు జరిగాయి. ఐదుగురు కు తీవ్ర గాయాలైయ్యాయి. నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం రోడ్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం కు చెందిన వేణుకుమార్, సంధ్య దంపతులు మరియు చిన్నారి ని బైక్ పై కోదాడ వైపు వస్తున్నారు. మండలం లోని ఆచార్లగూడెం వద్దకు రాగానే...బైక్ అదుపు తప్పి...పడిపోయారు. ఈ ప్రమాదంలో భార్య, భర్తలకు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని 108 ద్వారా ఖమ్మం తరలించారు. అదే విధంగా నేలకొండపల్లి కి చెందిన షేక్ మదర్సవలీ (30) అనే యువకుడు కోదాడ వైపు నుంచి నేలకొండపల్లి కి వస్తుండుగా... పెట్రోల్ బంక్ సమీపంలో డివైండర్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. అదే విధంగా మండలం లోని చెరువుమాధారం క్రాస్ రోడ్ వద్ద బైక్ నుంచి పడి ఇరువురు కు తీవ్ర గాయాలైయ్యాయి. వీరిని కోదాడ తరలించారు.

# సింగరేణి కాలుష్య వ్యతిరేక ధర్నాకు మరియు దళ సభ్యుల సంఘీభావం



**సత్తుపల్లి, ఫిబ్రవరి 23: మహా:** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి సమీపాన నిర్మించిన సింగరేణి శైలో బంకర్ కాలుష్యం బారి నుండి తమను రక్షించాలని గత 14 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు రోమన్ క్యాథలిక్ చర్చ్ మరియు దళ సభ్యులు సంఘీభావం తెలిపారు. ఏసుక్రీస్తు తమ బాధలు ఎరిగి సింగరేణి అధికారుల మనసును మార్చి కాలుష్యం కోరల నుండి రక్షించాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారోజు శ్రీను, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు నాగేశ్వరరావు, కడారి మదీనా, పాలకుర్తి రాజు, పాలకుర్తి ప్రభుదాసు, కొండ నాగరత్నం, పాలకుర్తి ప్రభాకర్ రావు, కిష్టపాటి కోటిరెడ్డి, కొత్త సాంబయ్య, రాజిని చంద్రం, వాడపల్లి నాగమణి, వాడపల్లి అరుణ, మారోజు నాగరాజు, పాలకుర్తి ప్రవీణ్, ఉప్పతల పద్మ, పలువురు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# సమాజ వికాసానికి సాహిత్యం దోహదం



**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 23, మహా:** సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుందని ఉదయ సాహితి తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి పేర్కొన్నారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఉదయసాహితి(సాహిత్య వికాస వేదిక) తెలంగాణ రాష్ట్ర సర్వ సభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో దాస్యం సేనాధిపతి ప్రసంగించారు. సమాజ మార్పును కోరే రచనలు రావాలన్నారు.

# వరి పంటలకు ఇప్పుడు నీటిని అందించాలి



**కూసుమంచి, ఫిబ్రవరి 23, మహా:** కూసుమంచి మండలంలోని కూసుమంచి గ్రామంలో నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకం ఫేస్ 2 కింద సాగులో ఉన్న వరి పొలాలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ ప్రాంతంలో అక్కడక్కడ నీటి ఎద్దడి ఉన్న కారణంగా రైతులందరూ సమన్వయంతో నీటిని వినియోగించుకోవాలని, సాగునీటిని వృధా చేయవద్దని, రెండు, మూడు రోజుల్లో లిఫ్ట్ ఇరిగేషన్ ఫేస్ 2 మరమ్మతులు పూర్తవుతాయని సమాచారం ఉందని కావున రైతులు నీటిని అవసరానికి తగినట్టుగా వాడుకోవాలని, సాగునీటికి ఇబ్బంది ఉండబోదని తెలియజేశారు. నీటి పారుదల, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులందరికీ నీటి విడుదల షెడ్యూల్ను తెలియపరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సీనియర్ కమ్యూనిస్టు నేత బద్దె రాములు వర్ధంతి

**అశ్వారావుపేట, ఫిబ్రవరి 23, మహా:** సీపీఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ బద్దె రాములు వర్ధంతిని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఆయన స్వర్గస్తులై ఎనిమిదేళ్లు పూర్తైన సందర్భంగా దొంతికుంట గ్రామంలోని ఆయన స్థూపం వద్ద సీపీఐ జెండా ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు సయ్యద్ సలీం మాట్లాడుతూ, బద్దె రాములు 1960 దశకంలోనే కమ్యూనిస్టు ఉద్యమంలో చురుగ్గా పాల్గొని జీవితాంతం పార్టీకి అంకితభావంతో సేవలందించారని గుర్తుచేశారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని, యువత ఆయన ఆదర్శాలను అనుసరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.




# శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలి

- కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలకు తెరపడాలి
- విద్యార్థుల మరణాలకు కార్పొరేట్ కాలేజీలు బాధ్యత వహించాలి
- ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి
- విలేకరుల సమావేశంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**ఖమ్మం, ఫిబ్రవరి 23, మహా:** ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖమ్మం శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని యోగా నందిని ఆత్మహత్యకు కారకులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### కార్పొరేట్ విద్యా సంస్థల ఇష్టానుసార చర్యలు

కార్పొరేట్ విద్యా సంస్థలు మార్కులు, ర్యాంకుల పేరుతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నాయి. ఈ ఒత్తిడి వల్ల విద్యార్థులు మానసికంగా కుంగిపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం, ఇంటర్మీడియట్ బోర్డు, జిల్లా విద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు.

### విద్యార్థుల హక్కులపై దాడి

శ్రీ చైతన్య సంస్థ ఒక కళాశాల పేరుతో అనుమతి తీసుకుని అక్రమంగా 4 లేదా 5 బ్రాంచులను నిర్వహిస్తోంది. విద్యార్థులకు కనీస మౌలిక వసతులు లేకుండా, అనారోగ్యకరమైన భోజనాన్ని అందిస్తూ, విద్యాబోధన పేరుతో కఠిన నిబంధనలను విధిస్తోంది. తల్లిదండ్రులు ఫీజు కట్టకపోతే విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేయడం, క్లాస్‌రూమ్‌లలో అవమానకరంగా మాట్లాడటం వంటి అనేక అక్రమాలు జరుగుతున్నాయి.

### న్యాయ విచారణ బాధ్యులపై కఠిన చర్యల డిమాండ్

యోగా నందిని మరణానికి జవాబుదారులైన వారిపై న్యాయ విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని పి.డి.ఎస్.యు నేతలు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, లేనిపక్షంలో విద్యార్థి ఉద్యమాలను ప్రారంభించి, ఖమ్మం శ్రీ చైతన్య కళాశాల రద్దయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

### ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని, ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలనే డిమాండ్ చేశారు.

### పి.డి.ఎస్.యు నేతల హాజరు

ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు , జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ గాంధీ, సాగర్, కిరణ్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న ఎండిపోతే ఆత్మహత్యలు శరణ్యమంటున్నా రైతులు

**బోనకల్,ఫిబ్రవరి 22, మహా:** సాగర్ నీరు విడుదల చేయాలని మండల పరిధిలో కలకోట మేజర్ పరిధిలోని నారాయణపురం గ్రామ రైతులు ఆదివారం ఆందోళన నిర్వహించేందుకు సిద్ధమయ్యారు.రైతులకు మద్దతుగా రైతులు, రైతు సంఘాల నాయకులు దీక్షలో కూర్చొనున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలకోట మైనర్ పరిధిలో సాగు చేసిన మొక్కజొన్న పంట నీరందక ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వారబందీ విధానంలో నీరు విడుదల చేస్తున్నా.. ఆయకట్టు పై భూములకు మాత్రమే సరిపోతోందని, చివరి భూముల్లో పైర్లు ఎండిపోతున్నాయని, ఆ రైతుల కష్టాలు కన్నీటి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని వాపోయారు. గత పది రోజులుగా సాగునీటి కోసం రైతులు భగీరథ ప్రయత్నాలు చేసినా ఫలితం లేదన్నారు. బీబీసీకి 600 క్యూసెక్కులకు తగ్గకుండా నీటినిస్తేనే పంటలు దక్కుతాయని.. తాము పలుమార్లు చెప్పినా అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నీటిని అధికారులు ఆంధ్రకు తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు.పంట చేతికందే సమయంలో సరిపడా నీరందక పంటలు ఎండిపోతుంటే ఎలా కాపాడుకోవాలో తెలియక నిరాహార దీక్షకు దిగుతామని తెలిపారు. ఎన్ఎస్పి అధికారులకు చెప్పిన రైతు గోడు ఏమాత్రం



పట్టించుకోకుండా గాలికి వదిలేస్తున్నారని అన్నారు.ఎన్నెస్పీ ఉన్నతాధికారులు స్పందించి చివరి భూములకు నీరందించాలని లేని యెడల దీక్ష చేపడుతామని స్పష్టం చేశారు.కలకోట, నారాయణపురం మైనర్ కాలువల పరిధిలోని చివర భూములకు తడులు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# మానవత్వం చాటుకున్న యువత..

- గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న రేణుక కు సహాయం చేయాలని వాట్సాఫ్ గ్రూపుల్లో కోరిన యువత..
- భారీగా స్పందించిన యువత, వ్యాపారస్థులు, ప్రజలు





**కూసుమంచి, ఫిబ్రవరి 23,మహా:** ప్రజల్లో మానవత్వం దాగి ఉందని కూసుమంచి మండల ప్రజలు, యువత మరో సారి నిరూపించారు. ఎవరికైనా అర్థిక సహాయం, చేయూతను అందించాలని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే చాలు పెద్ద సంఖ్యలో స్పందించి చేతనైన సహాయం అందించి మీకు తోడుగా మేమున్నాం అంటూ ముందుకు వస్తున్నారు.. గతంలో చాలా మంది నిరుపేదలకు అర్థిక చేయూతను అందించిన యువకులు, ప్రజలు, మరోసారి ఓ నిరుపేద ఆడబిడ్డకు అర్థిక చేయూతనందిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. గతంలో ఎంతో మందికి చేయూతను అందించి మెరుగైన వైద్యం కోసం సహాయం చేసి, మరణం నుంచి రక్షించిన దాఖలాలు ఉన్నాయి.

## గుండె సంబంధిత వ్యాధితో దీనా స్థితిలో నిరుపేద మహిళ

కూసుమంచి మండలం, నేలపట్ల గ్రామానికి చెందిన తాటికొండ రేణుకా గత కొద్ది రోజులుగా హృదయ సంభంధిత వ్యాధితో బాధపడుతుంది.

ఒంటరి మహిళ,ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం కోసం కూసుమంచిలోని చౌడవరపు రమేష్ దుకాణంలో కార్మికురాలిగా పనిచేస్తున్నారు. ఇటీవల ఆమెకు వైద్యపరీక్షలు చేయగా ఆమె వయస్సుకు ఉండవలసిన గుండె పరిమాణం కంటే చాలా ఎక్కువగా ఉంది. హృదయంలోని ఒక వాల్వ్ నుండి రక్తం లీక్ అవుతూ ఉంది. ఒక పేద సామాన్య మహిళ ఇలాంటి పెద్ద ఆరోగ్య సమస్యలో చిక్కుకోవడం చాలా బాధాకరం. అటువంటి స్థితిలో రాష్ట మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయం, నేలపట్ల గ్రామ నాయకుల చొరవ వలన ఆమెకు ఓపెన్ హార్ట్ సర్జరీ కి అవసరమైన ఖర్చులు రూ.2.5 లక్షలు ప్రభుత్వ సాయం అందటంతో ఆమెకు ఒక గుండెనాళం మరమ్మత్తు జరిగింది. హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో ఆపరేషన్ కొరకు తమ స్వంతంగా అప్పులు చేసి 1.5లక్షలు ఖర్చు చేసుకున్నారు. ఏదో ఒక పని చేయూకుంటే నెల గడవని పరిస్థితిలో ఉన్న రేణుక ప్రస్తుతం ఎలాంటి పనిచేయలేదు కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. ఇలాంటి సమయంలో తన వైద్య ఖర్చులు ,ఆహారం,తన చిన్నపిల్లల కోసం ఆరాటపడుతూ మండల ప్రజలు పెద్దలు ఏమైనా సహాయం చేస్తారని ఆశిస్తున్నది

తన వద్ద ఉన్న కాస్తో, కూస్తో డబ్బులు సరిపోక కొంత అప్పు చేసి వైద్యం చేయించిన ఫలితం లేకపోయింది. ఆపరేషన్ చేయాలని, అందుకు రూ.3లక్షలకు పైగా సర్జరీ ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో రేణుక , ఆమె కుటుంబ సభ్యులు బోరున విలపించారు. అప్పులు చేసే ప్రయత్నం చేసినా ఆస్తులు లేకపోవడంతో ఎవరు అప్పులు ఇవ్వలేదు. ఉన్న కాస్త డబ్బులతో మందులు తెచ్చుకుని మింగుతున్నారు. డబ్బులు కట్టలేని పరిస్థితిలో ఉండగా ఆసుపత్రి వాళ్ళు ఇంటికి పంపించారు. ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి గ్రామానికి చెందిన కొందరు యువకులు సోషల్ మీడియాలో ఆమె పరిస్థితిని వివరిస్తూ అర్థిక చేయూతను అందించాలని పోస్టులు పెట్టారు. చేయూతను అందించి ఆదుకోవాలని కోరారు.

## చేయూతను అందిస్తున్న యువత, ప్రజలు..

రేణుక పరిస్థితిని వివరిస్తూ వాట్సాప్ లలో పోస్టు చేయడంతో వందలాది మంది స్పందించి అర్థిక చేయూతనందిస్తున్నారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ పైసలు లేక వైద్యం చేయింసుకోలేని పరిస్థితుల్లో ఉన్న ఓ నిరుపేద మహిళ కు యువత, ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులు అండగా ఉంటున్నారు.. పదుల సంఖ్యలో యువత, ప్రజలు స్పందించి భారీగా అర్థిక చేయూతను అందిస్తున్నారు. ముఖ్యంగా కూసుమంచి యువత అద్భుతంగా పనిచేస్తున్నారు. వారు సహాయం చేయడమే కాకుండా వారి స్నేహితులు,బందువులు, నాయకులు, వారి వారి పార్టీల నాయకులకు సమాచారం అందించి సహాయం చేయిస్తున్నారు. దీంతో రేణుక కు కొంత డబ్బు సమకూరింది. మరికొంతమంది సహాకరిస్తే ఆమెకు మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉంటుందని, అందరు తమకు తోచిన విధంగా సహాయం అందించాలని కోరుతున్నారు.. సహాయం చేయదలుచుకున్న వారు **ఫోన్ పే/గుగుల్ పే:0916300909896** కు పంపవచ్చు లేదా స్వయంగా అందించవచ్చు.

## నిరుపేద మహిళకు సురేష్ అర్థిక చేయూత

కూసుమంచి మండలం, నేలపట్ల గ్రామానికి చెందిన తాటికొండ రేణుకు ఖమ్మం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ చేయూతనందించారు. సమస్యను తెలుసుకొని ఆమెకు సహాయంగా భూక్య సురేష్ నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆమెను పరామర్శించి 50కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ రేణుక, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా ఆమె శస్త్ర చికిత్సకి అవసరమైన 2.5లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ అందించినట్లు స్థానిక నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హఫీజుద్దీన్, కొరివి వెంకటరత్నం, మంకెన.వాసు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మంచ్యా నాయక్, ఎన్ పీ.చారి, చిలకబత్తిని.రామారావు, కళ్లెం శేషి రెడ్డి, బెల్లంకొండ కిరణ్ కుమార్, కొక్కిరేణి రమేష పాల్గొన్నారు.



# రేఖ గుప్తా నాయకత్వంలో ఢిల్లీ అభివృద్ధి చెందాలి



**బోనకల్, ఫిబ్రవరి 22, మహా:** ఢిల్లీ రాజకీయాల్లో ఓ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో ఆమె తీసుకోనున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలు రాజధానికి కొత్త దిశను చూపనున్నాయని భారతీయ జనతా పార్టీ మండల ఓబిసి అధ్యక్షులు మరిదు పరుశురాం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేఖ గుప్త బిజెపి తరపున శాలిమార్ బాగ్ నుంచి శాసనసభకు ఎన్నుకోబడి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగానున్నారని అన్నారు.ఆమె అనుభవం, నిబంధత ప్రజల పట్ల ఉన్న నిస్వార్థ సేవాతత్వం ఢిల్లీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనున్నాయనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేఖా గుప్తాకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె నాయకత్వంలో ఢిల్లీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# నేర్సుల. ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన చింతకాని మండల బిజెపి పార్టీ నాయకులు



**చింతకాని, ఫిబ్రవరి 23(మహా):** మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన నేర్సుల ఎల్లయ్య పంట నష్టపోయి తీవ్ర మనస్థాపానికి లోనై ఆత్మహత్య చేసుకున్న ఎల్లయ్య కుటుంబ సభ్యులను చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి ద్వారా సమాచారం తెలుసుకున్న మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు గారు,జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ గారు పరామర్శించి, వారికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది. మనోధైర్యం చెందకుండా ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వెంటనే కాంగ్రెస్ గవర్నమెంట్ చనిపోయిన ఎల్లయ్య కుటుంబానికి 10లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో.. బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి, మాజీ మండల అధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, వందనం మాజీ సర్పంచ్ కొరిపెల్లి శ్రీను, అనగాని రామారావు,షేక్ సిద్దుమియా, బక్కసత్యమూర్తి,నారపోగు నర్సింహారావు, లచ్చగూడెం బూత్ అధ్యక్షులు చింతాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు న్యాయం చేయండి: సోమయ్య



**కూసుమంచి, ఫిబ్రవరి 23, మహా:** తెలంగాణ ప్రజల ఆకాంక్ష, ఉద్యమ కారుల త్యాగాలు , బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని గతంలో పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం చేసిందని, ఇప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు అండగా ఉండాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య కోరారు. కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ పంక్షన్ హాల్ లో ఉద్యమకారుల జేఏసీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ మిగులు బడ్జెట్ గా ఉండే తెలంగాణ ను అప్పుల తెలంగాణగా మార్చడమే కాకుండా తెలంగాణ ద్రోహులను అందలమెక్కించి , ఒక నియంతగా అప్రజాస్వామిక ధోరణిలో మాజీ సీఎం కేసీఆర్, టిఆర్ఎస్ పరిపాలన ను ఉందన్నారు. తెలంగాణ ను వ్యతిరేకించిన వారిని పక్కనేసుకుని, పదవులిచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాస్వామ్యకవాదులను మర్చిపోయారని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ రామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, రాష్ట్ర నాయకులు అన్వర్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తుల్జా రెడ్డి, డిజిటల్ మీడియా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కోశాధికారి చంద్రన్న ప్రసాద్, కళాబృందం రాష్ట్ర నాయకులు పాలకుర్తి కృష్ణ, అంబాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకే టాలెంట్ టెస్ట్



**ఇల్లెందు , ఫిబ్రవరి 23 , మహా:** సాహితీ జూనియర్ కాలేజ్ వేదికగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇల్లందు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మగాని హరీష్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఈ టాలెంట్ టెస్ట్ ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా వచ్చే బోర్డు ఎగ్జామ్స్ కు ముందస్తుగా ఇదొక ప్రాక్టీస్ గా విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. పదవ తరగతి పరీక్షలు జీవితంలో మొదటి మెట్టు లాంటిదని దీన్ని బలంగా వేస్తేనే మిగిలిన మెట్లు కూడా సులువుగా ఎక్కవచ్చని వారన్నారు ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సాహితి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రాంబాబు ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఎన్ సాయి, ఏఐఎస్ఎఫ్ గర్ల్స్ వింగ్ అఖిల, అపర్ణ, వివిధ పాఠశాలల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బోనకల్,ఫిబ్రవరి 22, మహా:** పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం 25 సంవత్సరాల తర్వాత 1999 -2000 సంవత్సరపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా ఆదివారం బోనకల్లో జరిగింది. విద్యార్థులు,ఉపాధ్యాయులు తమ గత స్మృతులను నెమరవెర్చుకున్నారు.ఉపాధ్యాయులను శాలువా మెమెంటోతో ఘనంగా సత్కరించారు.అనంతరం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారుపాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు వీరయ్య,అప్పటి ఉపాధ్యాయులు ఇటీవల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా రిటైరైన విద్యాధరి,అంబటి శాంతయ్య,ఇటీవల రిటైర్ అయిన ఉపాధ్యాయులు వెంకటరెడ్డి,ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు,ఎస్కే హుస్సేన్,ఎన్ ప్రసాద్,జి ప్రసాద్,ఎన్వి రమేష్ వీరితోపాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు సేవాలాల్ మహారాజు

**ఇల్లెందు ఫిబ్రవరి 23,మహా:** శ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట వేడుకలకు ముఖ్య అతిథిగా ,బి ఆర్ ఎస్ పార్టీ శాసనమండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్ ఇల్లందు మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ లు హాజరయ్యారు. ఇల్లందు మండలం మసివాగు గ్రామపంచాయతీ ధర్మారం తండా గ్రామం నందు ఏర్పాటుచేసిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ముగింపు వేడుకలకు భారత రాష్ట్ర సమితి ఉద్యమ నాయకులు రామ్ నాయక్ లకావత్ దేవిలాల్ ఆహ్వానం మేరకు వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగాశాసనమండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీందర్ ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు హరిప్రియ నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మహిమాన్విత పురుషుడని అనేక మహిమలు చూపిఆదర్శప్రాయుడయ్యాడని ఉత్తమమైన



బోధనల ద్వారా బంజారాల ఆరాధ్య దైవం అయ్యారని అన్నారు. .ఈ కార్యక్రమంలోఇల్లందు మండలం ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటిరేణుక, బోడ రమేష్,లకావత్ రాందాస్, లకావత్ బాబులల్, ఇస్లావత్ రాజు భూక్యా సక్రరు,లకావత్ శంకర్ తేజవత్ వీరన్న,పట్టణ కమిటీగిన్నారపురాజేష్,సాతల హరికృష్ణ,ఎంటెక్ మహేందర్, కాసాని హరిప్రసాద్ యాదవ్, లలిత్ కుమార్ పాసి, మునిగంటి శివ, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యబలి పూజ కార్యక్రమం

**బోనకల్, ఫిబ్రవరి 22, మహా:** మండల పరిధిలో రావినూతల విచారణలో ఆదివారం రోమన్ క్యాథలిక్ చర్చ్ నందు ఖమ్మం మేత్రాసన పీఠాధిపతి సకిలి ప్రకాష్ రావు రావినూతల విచారణలో దివ్యబలి పూజ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో విచారణ పరిధిలోని రోమన్ క్యథలిక్ చర్చ్ భక్తులు పాల్గొని ఏసుప్రభుని పూజించారు, ఏసు ఇతరులను ప్రేమించమని ఇతర తప్పులు క్షమించమని బోధించి, బోధించినవి పాటించాలని అదేవిధంగా విశ్వాసులు పాటించాలని కోరారు.ఈ సందర్భంగా సంఘవిశ్వాసులు బిషప్ ను శాలువతోను పూలమాలలతోను సత్కరించారు.ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ జి అమృతయ ఫాదర్ మేడి కిరణ్ పాల్, ఫాదర్ విజయ్,ఫాదర్ జాజిరెడ్డి,ఫాదర్ జోనాతన్ (యుఎస్ఏ), సిస్టర్ ఆల్ ఫ్రీ,సిస్టర్ బిజిలి,సంఘ పెద్దలు పాల్గొన్నారు.



## డేరంగుల శివసాయికి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ నివాళి



**ఇల్లెందు ఫిబ్రవరి 23 , మహా:** ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు డేరంగుల పోశం కుమారుడు డేరంగుల శివ సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆదివారం డేరంగుల పోషం స్వగృహంలో ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ బీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ దిండిగాల రాజేందర్ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండలం ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి రేణుక 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కే శీను, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్, పట్టణ కమిటీ గిన్నారపు రాజేష్,సాతల హరికృష్ణ, ఎంటెక్ మహేందర్, కాసాని హరిప్రసాద్ యాదవ్, లలిత్ కుమార్ పాసి, మునిగంటి శివ, గడ్డి శీను, వర రమేష్, రఘువీరా రెడ్డి, నారాయణమ్మ,పోదురి లక్ష్మీనారాయణ, బజారు సత్యనారాయణ, బానోత్ నాగేందర్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షలో గందరగోళం

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం!
- అధికారుల నిర్లక్ష్యంతో అన్యాయానికి గురైన నిరుపేద విద్యార్థులు!
- హాల్ టికెట్ అవకతవక, మెమో లేని విద్యార్థుల అవస్థలు.
- ఆదాయ ధ్రువీకరణలో భారీ పొరపాటు
- బాధిత విద్యార్థులకు మరో అవకాశం కల్పించాలన్న ప్రజా డిమాండ్!



**ఖమ్మం, ఫిబ్రవరి 23, మహా:** తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్ష ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగింది. అయితే ఖమ్మం జిల్లాలో జరిగిన ఈ పరీక్షలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. పరీక్షా విధానం పూర్తిగా గందరగోళంగా సాగింది. నిర్లక్ష్యపు నిర్వహణ, అధికారుల బాధ్యతారాహిత్యం కారణంగా పేద విద్యార్థులు అన్యాయానికి గురయ్యారు. ఒకే హాల్ టికెట్‌ను ఇద్దరు విద్యార్థులకు మంజూరు చేయడం, ఆదాయ ధ్రువీకరణలో భారీ పొరపాట్లు, మెమో లేని విద్యార్థులకు అనుమతి నిరాకరణ లాంటి ఘటనలు వెలుగుచూశాయి. పరీక్ష రాయలేకపోయిన విద్యార్థులు కన్నీరు మున్నీరవుతుంటే, వారి తల్లిదండ్రులు ఆగ్రహంతో గళమెత్తుతున్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థులకు మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

### హాల్ టికెట్ గందరగోళం పరీక్ష రాయలేకపోయిన విద్యార్థి!

ముందుగా వచ్చిన విద్యార్థి పరీక్ష రాశాడు .తర్వాత వచ్చిన విద్యార్థిని హల్లోకి అనుమతించలేదు! ఖమ్మం జిల్లా రూరల్ మండలంలోని స్వర్ణభారతి కళాశాలలో జరిగిన పరీక్షలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయి. ములకపాటి ధీరజ్ అనే విద్యార్థికి ఇచ్చిన హాల్ టికెట్ మరో విద్యార్థికి కూడా ఇవ్వడం, అనంతరం నిర్వాహకులు ఏమీ స్పష్టంగా తెలియకపోవడం ఘోరంగా మారింది. ముందుగా వచ్చిన విద్యార్థి పరీక్ష రాశాడు, కానీ ధీరజ్‌ను హల్లోకి అనుమతించకపోవడంతో అతడు నిస్సహాయంగా ఇంటికి వెళ్లిపోయాడు. తల్లిదండ్రులు వెంటనే స్పందించి, ఇది స్పష్టమైన అవకతవక అని ఆరోపిస్తున్నారు.

### విద్యార్థికి తీరని అన్యాయం!

కూసుమంచికి చెందిన మరో విద్యార్థికి హాల్ టికెట్ ఉన్నప్పటికీ, మెమో లేని కారణంగా పరీక్ష రాయనివ్వకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. విద్యార్థి తల్లిదండ్రులు పూర్తి వివరాలు చూపించినా, నిర్వాహకులు పట్టించుకోలేదు. తప్పిది అధికారులదే కానీ, శిక్ష విద్యార్థికి పడిందన్న తల్లిదండ్రుల వాదన తీవ్ర చర్చనీయాంశమైంది. నేలకొండపల్లి మండలానికి చెందిన ఎస్సీ విద్యార్థి ప్రవేశ పరీక్ష రాసేందుకు సిద్ధంగా ఉన్నాడు. కానీ ఆదాయ ధ్రువీకరణ పత్రంలో రూ.1.30 లక్షల స్థానంలో రూ.13 లక్షలు నమోదయ్యాయి! ఈ పొరపాటు వల్ల విద్యార్థికి పరీక్ష రాసే అవకాశం లేకుండా పోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన అతడు, తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నా, అధికారుల నిర్లక్ష్యం వల్ల అతని భవిష్యత్తుపై పెను ముప్పు ఏర్పడింది.